క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ సీజ్

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం ఇసుక ట్రాక్టర్ సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. చందుపట్ల గ్రామ పంచాయతీ పరిధి కందిమల్లవారిగూడెంకు చెందిన ఆదిముల్ల వెంకన్న.. వంగమర్తి నుంచి ఇండ్లూరు వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. మామిడాల స్టేజీ వద్దకు రాగానే ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, ట్రాక్టర్‌ను సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.ధర్మా తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కస్తూరి ఫౌండేషన్ వితరణ


ఆట వస్తువులు అందజేస్తున్న కస్తూరి చరణ్

రామగిరి(నల్లగొండ) : కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 1, 2 కేంద్రాలకు రంగులు, గోడలపై చిత్రాలను వేయించి బుధవారం విద్యార్థులకు ఆట వస్తువులు, యూనిఫాం అందజేశారు. అదేవిధంగా రెండు అంగన్‌వాడీ కేంద్రాలను కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ గ్యాస్ పొయ్యిలు, కుక్కర్లను బహూకరించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, సర్పంచ్ రొట్టెల రమేష్, సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునిత, జాకటి మోష, టీచర్లు జానమ్మ, ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, మహేష్, రామకృష్ణ, నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చండూరు : ఈ సంవత్సరం జూన్ 18 నాటికి కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొంది, 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం లో రైతులకు రైతు బీమాపై అవగాహన కల్పించారు. గతంలో రైతు బీమా చేసుకోనివారు, నామినీ ఏదేని కారణాల వల్ల మృతి చెందినట్లయితే రైతులు నామినీ మార్పు చేసుకోవారన్నారు. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జతపరిచి ఏఈఓకు ఇవ్వాలన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు ఊదరి లింగయ్య, ఊదరి సతీష్ బుధవారం ఆ గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ అనిత మల్లికార్జున్, ఊదరి ఆంజయ్య, బొబ్బలి వెంకట్, కుందూరు ప్రవీణ్‌రెడ్డిలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ ఆర్థికసాయం


నివాళులర్పిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

కేతేపల్లి : మండలంలోని కొప్పోలు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బచ్చలకూరి కిశోర్ కుటుంబ సభ్యులను భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. కిశోర్‌ను ఖననం చేసినచోట పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్షా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంపీ వెంట దైద రవీందర్, వేదాసు శ్రీధర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ జి.రవీందర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, కప్పల సైదులు, గాజుల సుకన్య తదితరులు ఉన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన గీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయనను గీత కార్మికులు సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బొడిగె బాలకృష్ణ, ఊడుగు శ్రీనివాస్, ఎంఎస్‌గౌడ్, మల్లేష్, సత్యనారాయణ, రమేష్, సత్యనారాయణ, సతీష్, వరగంటి శ్రీనివాస్, రవి, వెంకటేష్, హరిశంకర్, నాగేష్, మహేష్ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుంటే చూసి ఓర్వలేక రైతులకు ద్రోహం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పన్నాగం పన్నిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం నల్లగొండలోని పెద్ద గడియారం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచితంగా కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలు అందిస్తుంటే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు తొలగించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, కనగల్ ఎంపీపీ కరీంపాషా, అభిమన్యు శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, కటికం సత్తయ్యగౌడ్, సుంకరి మల్లేష్‌గౌడ్, ఫరూదుద్దీన్, మాలె శరణ్యారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, లొడంగి గోవర్ధన్, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అయితగాని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చండూరు : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చంద్రబాబు శిష్యుడే రేవంత్‌రెడ్డి

చండూరు : చంద్రబాబు శిష్యుడే రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి మాటలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చండూరులో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు వ్యవసాయం దండగా అంటే నేడు రేవంత్ రైతులకు కరెంటు 24 గంటలు వద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, ప్రచార కార్యదర్శి బొడ్డు సతీష్‌కుమార్, బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

మునుగోడు : రైతులకు కేవలం మూడు గంటల విద్యుత్ మాత్రమే చాలని వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మరోమారు నోరుజారితే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, అనంత లింగస్వామి, బొడ్డు నాగరాజుగౌడ్, మాదగోని దేవలోకం, యడవల్లి సురేష్, ధర్మయ్య, రవి పాల్గొన్నారు.


మునుగోడు మండల కేంద్రంలో..


మర్రిగూడలో..

మర్రిగూడ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ నల్ల యాదయ్య, దళితబంధు జిల్లా కమిటీ సభ్యుడు లపంగి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్లు పందుల యాదయ్య, బాలం నర్సింహ, ఐతరాజు హన్మంతు, కొలుకులపల్లి యాదయ్య, సిలివేరు విష్ణు పాల్గొన్నారు.

నాంపల్లి : రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను మండల కేంద్రంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత ఆధ్వర్యంలో దహనం చేశారు. రైతు బంధు మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి, నర్సింహారావు, పోగుల వెంకట్‌రెడ్డి, యాదయ్య, రామాంజనేయులు, గణేశ్, సర్దార్, శ్రీశైలం, సత్తయ్య, కర్నె యాదయ్య, రమేష్, రాములు, సైదులు పాల్గొన్నారు.

నకిరేకల్ సీఐగా రాజశేఖర్



నకిరేకల్ : నకిరేకల్ సీఐగా పి.రాజశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ వెంకటయ్య ఇటీవల నల్లగొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు . సంగారెడ్డి సీఐగా పనిచేస్తున్న పి.రాజశేఖర్ నకిరేకల్‌కు బదిలీపై వచ్చారు.

టూటౌన్ ఎస్ఐగా నాగరాజు



నల్లగొండ క్రైం : నల్లగొండ టూటౌన్ ఎస్ఐగా రావుల నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి సీఐగా పదోన్నతి రావడంతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్‌బీకి బదిలీ అయ్యారు. నాగరాజు నాంపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

అవిశ్వాస తీర్మానం వెనక్కి తీసుకోవాలి

చండూరు : ఎంపీపీ పల్లె కళ్యాణిపై ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూతరాజు వెంకటేశం కోరారు. బుధవారం ఆయన చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ బిడ్డ, పల్లె కళ్యాణిని రాజకీయంగా దెబ్బతీయడానికి అవిశ్వాస తీర్మానం తెరమీదికి తీసుకువచ్చారని ఆరోపించారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం



నల్లగొండలో బాలికల జూనియర్ కళాశాలను బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



నకిరేకల్ : తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పట్టణంలోని అనేక పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. కొన్ని విద్యాసంస్థలు తరగతులను నిర్వహిస్తుండడంతో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మూసివేయించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమై నెల దాటినా నేటికీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను ఇవ్వలేదన్నారు. వసతిగృహాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, అనుమతి లేని పాఠశాలలపై, కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు.

కనగల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు మహ్మద్ అక్రమ్, నల్లబోతు శివ, కందుల శివ, బొడ్డు సతీష్, బైరగోని సతీష్, సన్ని, నాగరాజు, శివ, జానీ తదితరులున్నారు.

చండూరు : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు చండూరు మండలంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, మండల సహాయ కార్యదర్శి హరికృష్ణ, మండల ఉపాధ్యక్షులు పల్లె రాజు, పల్లె చరణ్, గడ్డం నవీన్, కొండ్రెడ్డి సాయి, శివ, సునీల్, చింటూ, హరీశ్, సాయి, రోహిత్, రాకేష్ పాల్గొన్నారు.

నకిరేకల్ : విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నకిరేకల్‌లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తరగతులను బహిష్కరించారు. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు అంబటి చిరంజీవి, రవీందర్, జగ్జీవన్, ఉపేందర్, అంబటి శ్రీనాథ్, గోపిచంద్, రిక్కి రాహుల్, జీవన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అమనగంటి గోపినాథ్, మండల కార్యదర్శి తన్వీర్, వంశీ, శివ, రాకేష్, శ్రీధర్, శివ, రాము పాల్గొన్నారు.

మునుగోడు : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారి శంకర్, సతీష్, చాపల శ్రీను, ఆంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, బూడిద శివ, శ్రీకాంత్, నర్సింహ, చంటి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండలంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. తండ జస్వంత్, అనిల్, భాస్కర్, మల్లేష్, శణేశ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

మునుగోడు : రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతూ 10 గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. బుధవారం మునుగోడులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పాల్వాయి చెన్నారెడ్డి, ముచ్చపోతుల నర్సింహ, దినేష్, సూర్యప్రకాష్, కందుల నర్సింహ, మహేష్, వెంకన్న, హరికృష్ణ, రాజభాస్కర్, వెంకటేశ్వర్లు, పరమేష్, దశరథ, బోయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించడంపై గట్టుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరిపెల్లి సత్యనారాయణ, ఐలయ్య, ఇంగిలి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, భీమగాని మల్లేశం, బుచ్చయ్య, కృష్ణయ్య, అంజయ్య, నరేందర్, శివ, ఆది, రాజు, యాదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మునుగోడు : సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్‌లో..

నకిరేకల్ : రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరుతూ టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం నకిరేకల్‌లో ర్యాలీ నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కరుణాకర్ రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, మామిడికాయల నాగయ్య, ఆవుల వేణు తదితరులు పాల్గొన్నారు.


గట్టుప్పల మండల కేంద్రంలో..


శాలిగౌరారంలో..

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, నాయకులు గూని వెంకటయ్య, నిమ్మల కృష్ణమూర్తి, కడారి అంజయ్య, పెరుమాండ్ల నరేశ్, మహేశ్, పాకాల సతీష్, రమేశ్, దామోదర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ వసతి గృహాల్లో సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులు గామయ్య, లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థినీవిద్యార్థులు, కళాశాల విదార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు బీసీ వసతి గృహ సంక్షేమ అధికారి గామయ్య సెల్ నంబర్ 9490034502, బీసీ బాలికల వసతి గృహం, కళాశాల వసతి గృహం అధికారిణి లక్ష్మీ సెల్ నంబర్ 9908278985 సంప్రదించాలని అన్నారు. విద్యార్థులు నేరుగా కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మునుగోడును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

మునుగోడు : వెనుకబాటుకు గురైన మునుగోడు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడులో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే దాదాపు రూ. 150 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించామన్నారు. పలు గ్రామాల మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు ఇటీవల రూ.73 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. ఆయన వెంట ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, ఈద శరత్‌బాబు, ఐతగోని విజయ్, రావిరాల కుమారస్వామి, స్వామి తదితరులు ఉన్నారు.


మునుగోడులో నిర్మిస్తున్న డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

చండూరు : చండూరు మున్సిపల్ పరిధిలో రూ.30 కోట్ల నిధులతో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అంగడిపేట రోడ్డులో వర్షాలు వస్తే ఇబ్బందిగా మారే కల్వర్టును నాణ్యతగా నిర్మిస్తామని తెలిపారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

రామగిరి(నల్లగొండ) : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19 వేల అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాతీయ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ సీహెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తిలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేశ్, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పల్లె నాగరాజు, వెంకటమ్మ, ప్రమీల, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి పోతెపాక వినోద్ అన్నారు. బుధవారం నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాములు, ఎల్లేష్, అనిల్, యాదగిరి, శ్రీశైలం, నవనీత, రేణుక, సైదమ్మ, నరేష్, కళావతి పాల్గొన్నారు.

కనగల్ : పంచాయతీ కార్మికులు ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, కొంగల నర్సింహ, పాండు, యాదయ్య, శంకర్, మంజుల, వాజీద్, కిరణ్, నగేష్, రాములు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 7వ రోజుకు చేరింది. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, మండల అధ్యక్షుడు పల్స సైదులు, నాగరాజు, సోములు, వేణు, శంకర్, ఎల్లమ్మ, లింగయ్య, వెంకటేశ్వర్లు, జానయ్య, శ్రీను, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కట్టంగూర్ సర్పంచ్ చెనగాని సతీష్ జీపీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, వెంకటనర్సు, యాదయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, గోపి, ఊట్కూరు శ్రీను, అబ్దుల్ మజీద్, భాస్కర్, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొన్న అంజయ్య, కొండయ్య, కాపుగొంటి శ్రీను, వెంకన్న, నర్సింగు శ్రీను ఉన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె ఏడో రోజు చేరుకుంది. బుధవారం సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లా జేఏసీ కన్వీనర్ కొండ వెంకటయ్య, నరసింహ, ఎండీ షకీల్, శేఖర్, శివశంకర్, ఎల్లయ్య, రమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం సమ్మెలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. రెడ్డిమల్ల యాదగిరి, నూకల పెద్దమ్మ, పందుల నర్సింహ, జలందర్, మేకల స్వామి, యాదమ్మ, లింగయ్య, లక్ష్మమ్మ, సుజాత, అరుణ, శంకరయ్య, విజయ పాల్గొన్నారు.

చండూరు : గ్రామ పంచాయతీ కార్మికులు చండూరు చౌరస్తాలో మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన, రాస్తారోకో చేశారు. కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, ఏర్పుల సైదులు, శంకరయ్య, సురేష్‌నాయక్, దాసు, పుష్పలత, సునీత, కళమ్మ, అండాలు, అబ్బయ్య, రాములు పాల్గొన్నారు.

మర్రిగూడ : పంచాయతీ కార్మికులు బుధవారం మర్రిగూడ వీధుల్లో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వట్టిపల్లి హన్మంతు, ఊరిపక్క లింగయ్య, పోలెపల్లి రాములు, అమ్రాబాద్ సునీత, రాములు, ఏరుకొండ లచ్చయ్య, నర్సింహ, ముత్తమ్మ, పద్మ పాల్గొన్నారు.

నాంపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపారు. నరేష్, మరియమ్మ, వెంకటమ్మ, రామస్వామి, రవితేజ, పార్వతమ్మ, సులోచన, గణేశ్, ఎల్లమ్మ, శ్రీశైలం పాల్గొన్నారు.


నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు


నార్కట్‌పల్లి : అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చుని నినాదాలు చేస్తున్న కార్మికులు


కనగల్ : అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ


నోట్‌బుక్స్ అందిస్తున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

నల్లగొండ టౌన్ : నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన నోట్ పుస్తకాలు, బ్యాగులను బుధవారం సొసైటీ కార్యాలయంలో హెచ్ఐవీ చిన్నారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు మాట్లాడుతూ నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలుగా హెచ్ఐవీ చిన్నారులకు విద్య, వైద్యంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హెచ్ఐవీ బాధితులకు చేయూతనందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవన్‌కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, కె.దయాకర్‌రావు, ఆకునూరి లక్ష్మయ్య, సొసైటీ వ్యవస్థాపకులు కె.వెంకన్న, ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, సంపత్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ 2022 మార్చిలో అసెంబ్లీలో కార్మికుల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించని కారణంగా అప్పులు చేసి విద్యార్థులకు భోజనం అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ, అవుత సైదులు, దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయ్యన్న, పెంచర్ల సైదులు, అదిమల్ల సుధీర్, యాదమ్మ, రాజ్యలక్ష్మి, మేడి సైదులు, అనురాధ, లక్ష్మమ్మ, కిన్నెర సైదమ్మ, ముత్తమ్మ, లలిత, అండాలు, పద్మ, వసంత, అలివేలు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు